LIVING ON THE EDGE

గొప్ప ప్రభావశీల సంఘం

శిష్యుని స్వరూపం (ప్రొఫైల్)

LIVING ON THE EDGE™

లివింగ్ ఆన్ ద ఎడ్జ్ గురించి

"లివింగ్ ఆన్ ది ఎడ్జ్" క్రైస్తవులు క్రైస్తవులుగా జీవించడానికి సహాయం చేస్తుంది. 1995లో పాస్టర్ మరియు రచయితయైన చిప్ ఇంగ్రామ్ గారి రేడియో పరిచర్యలో ఒక శాఖగా దీనిని స్థాపించారు. ఇది దేవుని దయతో ప్రపంచవ్యాప్త శిష్యత్వ పరిచర్యగా ఎదిగింది. "లివింగ్ ఆన్ ది ఎడ్జ్" ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు యేసు యొక్క పరిణతి చెందిన శిష్యులుగా మారడానికి సహాయం చేయడానికి బోధన, శిక్షణ మరియు శిష్యత్వ సాధనాలను అందిస్తుంది.

గొప్ప ప్రభావశీల
సంఘం

విషయ సూచిక

సెషన్ 1 .... **పేజీ 4**

ప్రారంభించుట

సెషన్ 2 .... **పేజీ 16**

దేవుడు నానుండి ఏం కోరుకుంటున్నాడు?

సెషన్ 2 .... **పేజీ 22**

నా జీవితం పట్ల దేవుని ఉన్నతమైన ఉద్దేశాన్ని నేనెలా అర్థం చేసుకోగలను?

సెషన్ 4 .... **పేజీ 28**

నా జీవితంపట్ల దేవుని ఉద్దేశం ఏమిటి?

సెషన్ 5 .... **పేజీ 36**

నేను సమాజాన్ని ఎలా అనుభవించగలను?

సెషన్ 6 .... **పేజీ 42**

నాకు ఎదురయ్యే కీడును ఎలా జయించగలను?

సెషన్ 7 .... **పేజీ 48**

తరువాత ఏంటి?

LIVING ON THE EDGE

గొప్ప ప్రభావశీల

సంఘం

ప్రారంభించుట

సెషన్ 1

1. ఈరోజు మనం ఇక్కడ ఎందుకు ఉన్నాం?

A. దేవునిని ___మహిమ___ పరచడానికి

> నాతో కలిగి దేవునిని మహిమపరచండి; మనం కలిసి ఆయన నామాన్ని గొప్ప చేద్దాం
>
> కీర్తన 34:3

B. దేవునికి సన్నిహితంగా ___ఎదగడం___

> విశ్వాసవిషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము. ...
>
> హెబ్రీ 10:22

C. శిష్యులను తయారు చేయడానికి ఒక బైబిల్ ఆధారిత వ్యూహాన్ని ___పొందడం___

> కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించి తినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి.
>
> మత్తయి 28:19-20.

పాల్గొనుట: చర్చించుట

1. 3–5 సభ్యులున్న బృందంగా విడిపోయి, క్లుప్తంగా మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోండి. మనం కలిసి ఉన్న ఈ సమయం నుండి మీరు ఏం ఆశిస్తున్నారు?
2. మీ పిల్లల కొరకు మీరు ఏం కలలను కలిగి ఉన్నారు (లేదా భవిష్యత్ తరాల కోసం)?

2. మీ సంఘం పట్ల దేవుని దర్శనం/కల

A. ప్రతి తండ్రి/తల్లి, వారి పిల్లల కొరకు కలను కలిగి ఉన్నాడు.

B. మన పరలోకపు తండ్రి, తన పిల్లలలో ప్రతి వారి పట్ల ఒక కలను, దర్శనాన్ని కలిగి ఉన్నాడు.

C. తన పిల్లలను, యేసు వలె చేయడం దేవుని కల. (మత్తయి 5:48, రోమా. 8:29; ఎఫెసీ. 4:13)

D. శిష్యులను చేయడానికి సంఘం దేవుని ప్రణాళిక. (మత్తయి 5:13–16).

"క్రైస్తవులు నిజంగా క్రైస్తవుల్లా జీవించడమే సంఘంలో అతి ముఖ్యమైన అవసరం" **-చిప్ ఇన్గ్రాం**

E. ప్రశ్న: ఆరోగ్యవంతమైన సంఘం చూడడానికి ఎలా ఉంటుంది?

3. ఆరోగ్యవంతమైన సంఘానికి ఉండే మూడు లక్షణాలు

A. నశించిపోతున్న ప్రజలు క్రీస్తు యొద్దకు వస్తారు. .

గొప్ప ఆదేశం

కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు. నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించి తినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను.

మత్తయి 28:18-20

B. కనుగొనబడిన ప్రజలు, పరిపక్వతలో ఎదుగుతారు

గొప్ప ఆజ్ఞ

అందు కాయనన్ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింప వలెననునదియే. ఇది ముఖ్య మైనదియు మొదటిదియునైన ఆజ్ఞ. నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దానివంటిదే. ఈ రెండు ఆజ్ఞలు ధర్మ శాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమై యున్నవని అత నితో చెప్పెను.

మత్తయి. 22:37-40.

C. బలపరచబడిన ప్రజలు, సమాజంలోని అవసరతలను తీరుస్తారు.

గొప్ప కనికరం

అప్పుడు రాజు తన కుడివైపున ఉన్నవారిని చూచినా తండ్రిచేత ఆశీర్వదింపబడినవార లారా, రండి; లోకము పుట్టినది మొదలుకొని మీకొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి. నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి; దప్పి గొంటిని, నాకు దాహమిచ్చితిరి, పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి; దిగంబరినై యుంటిని, నాకు బట్ట లిచ్చితిరి; రోగినైయుంటిని, నన్ను చూడవచ్చితిరి; చెర సాలలో ఉంటిని నాయొద్దకు వచ్చితిరని చెప్పును అందుకు నీతిమంతులుప్రభువా, యెప్పుడు నీవు ఆకలిగొ నియుండుట చూచి నీకాహారమిచ్చి తివి? నీవు దప్పిగొని యుండుట చూచి యెప్పుడు దాహమిచ్చితివి? ఎప్పుడు పరదేశివై యుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి? దిగంబరివై యుండుట చూచి బట్టలిచ్చితివి? ఎప్పుడు రోగివై యుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను, చూచి, నీయొద్దకు వచ్చితిమని ఆయనను అడిగెదరు. అందుకు రాజుమిక్కిలి అల్పులైన యీ నా సహోదరు లలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చ యముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును.

మత్తయి 25:34-40.

మీ సంఘం ఈ మూడు పనులు చేస్తున్నట్లయితే, అది **గొప్ప ప్రభావశీల సంఘం**

4. ఆరోగ్యవంతమైన సంఘాలు, శిష్యులను తయారు చేయడానికి ఏం అవసరం.

A. ప్రతి సంఘం, శిష్యత్వాన్ని గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.

B. ప్రతి సంఘానికి మొదటగా శిష్యులుగా, రెండవదిగా నాయకులుగా ఉండే నాయకులు కావాలి.

"ఒక సంఘ అభివృద్ధి మరియు క్షీణత అనేవి దాని సంఘ కాపరి యొక్క ఆధ్యాత్మిక నాయకత్వం మరియు దాని శిష్యుల యొక్క విశ్వాస బలంపై ఆధారపడి ఉంటుంది." – డెన్నిస్ బారిల్

C. ప్రతి సంఘం శిష్యులను తయారు చేయడానికి ఒక స్వరూపం (PROFILE) మరియు ఒక పద్ధతి (PROCESS) కలిగి ఉండాలి.

5. శిష్యుని యొక్క ప్రొఫైల్: రోమా 12

1 కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్త మైనది.

2 మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.

3 తన్నుతాను ఎంచుకొనతగినదానికంటె ఎక్కువగా ఎంచుకొనక, దేవుడు ఒక్కొకనికి విభజించి
యిచ్చిన విశ్వాస పరిమాణప్రకారము, తాను స్వస్థబుద్ధిగలవాడగుటకై తగినరీతిగా తన్ను
ఎంచుకొనవలెనని, నాకు అను గ్రహింపబడిన కృపనుబట్టి మీలోనున్న ప్రతి వానితోను చెప్పుచున్నాను.
4 ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవములన్నిటికిని ఒక్కటే పని
యేలాగు ఉండదో, 5 ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము
ప్రత్యేకముగా అవయవములమై యున్నాము. 6 మన కనుగ్రహింపబడిన కృపచొప్పున వెవ్వేరు
కృపావరములు కలిగినవారమై యున్నాము గనుక, 7 ప్రవచనవరమైతే విశ్వాస పరిమాణముచొప్పున
ప్రవచింతము;పరిచర్యయైతే పరిచర్యలోను, 8 బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే
హెచ్చరించుటలోను పనికలిగియుందము. పంచిపెట్టువాడు శుద్ధమనస్సుతోను, పైవిచారణ చేయువాడు
జాగ్రత్తతోను, కరుణించు వాడు సంతోషముతోను పని జరిగింపవలెను.

9 మీ ప్రేమ నిష్కపటమైనదై యుండవలెను. చెడ్డదాని నసహ్యించుకొని మంచిదానిని హత్తుకొని యుండుడి. 10
సహోదర ప్రేమ విషయములో ఒకనియందొకడు అనురాగముగల వారై, ఘనతవిషయములో ఒకని నొకడు
గొప్పగా ఎంచుకొనుడి. 11 ఆసక్తి విషయములో మాంద్యులు కాక, ఆత్మయందు తీవ్రతగలవారై ప్రభువును
సేవించుడి. 12 నిరీక్షణగలవారై సంతోషించుచు, శ్రమయందు ఓర్పు గలవారై, ప్రార్థనయందు పట్టుదల
కలిగియుండుడి. 13 పరిశుద్ధుల అవసరములలో పాలుపొందుచు, శ్రద్ధగా ఆతిథ్యము ఇచ్చుచుండుడి.

14 మిమ్మును హింసించువారిని దీవించుడి; దీవించుడి గాని శపింపవద్దు.

15 సంతోషించు వారితో సంతోషించుడి; 16 ఏడ్చువారితో ఏడువుడి; ఒకనితో నొకడు మనస్సుకలిసి యుండుడి.
హెచ్చు వాటియందు మనస్సుంచక తగ్గువాటియందు ఆసక్తులై యుండుడి. మీకు మీరే బుద్ధిమంతులమని
అనుకొనవద్దు.17 కీడుకు ప్రతి కీడెవనికిని చేయవద్దు; మనుష్యు లందరి దృష్టికి యోగ్యమైనవాటినిగూర్చి
ఆలోచన కలిగి యుండుడి.18 శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా
ఉండుడి.19 ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడిపగతీర్చుట నా పని, నేనే
ప్రతిఫలము నిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడి యున్నది.20 కాబట్టి, నీ శత్రువు ఆకలిగొనియుంటే
అతనికి భోజనము పెట్టుము, దప్పిగొనియుంటే దాహమిమ్ము; ఆలాగు చేయుటవలన అతని తలమీద నిప్పులు
కుప్పగా పోయుదువు.21 కీడువలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము.

రోమా. 12:1-21.

A. రోమా 12లో కనబడే అయిదు ప్రధాన సంబంధాలు.

దేవుడు (1 వ)

లోకం (2 వ)

మీరు (3-8 వ)

విశ్వాసులు (9-13 వ)

అవిశ్వాసులు (14-21 వ)

B. రోమా 12కు ఒక శిష్యుడు ఎలా స్పందించాలి.

దేవుడు	నా జీవితాన్ని సమర్పించాలి
లోకం	లోక విలువల నుండి వేరుగా ఉండాలి.
మీకు మీరు	స్వీయ విమర్శలో శ్రద్ధ కలిగి ఉండాలి
విశ్వాసులు	ప్రేమతో పరిచర్య చేయాలి
అవిశ్వాసులు	దైవీకమైన రీతిలో కీడుకు ప్రతిగా మేలు చేయాలి.

C. దీన్ని కోల్పోవద్దు: నిజమైన శిష్యత్వం అంటే:

- ప్రదర్శన కాదు, కృపా ఆధారితమైంది.
- లావాదేవీ కాదు, సంబంధం.
- సైద్ధాంతికమైనది కాదు, ఆచరణాత్మకమైంది.
- అస్పష్టమైంది కాదు, కొలవదగినది.

6. సవాలు

A. మీరు కలిగి లేని దానిని ఇతరులకు ఇవ్వలేరు. మన ప్రజలు ఎలా అవ్వాలి అనుకుంటున్నామో, మనం ముందు అలా ఉండాలి..

B. దేవుడు మన ద్వారా శక్తివంతమైన కార్యాలు చేయాలంటే, ముందుగా ఆయన మనలో లోతుగా పనిచేయాలి

నాయకత్వ సమర్పణ/తీర్మానం

- నేను యేసు కొరకు నాయకునిగా ఉండడానికి ముందు, యేసుకు శిష్యునిగా ఉండడానికి సమర్పించుకున్నాను.

పాల్గొనుట - వ్యక్తిగత పరిశీలన మరియు చర్చ

1. ఆలోచన: ఒక దృక్కోణాన్ని పొందడానికి, శిష్యుడు కలిగి ఉండే ప్రతి లక్షణానికి స్కేల్ పై 1–10 వరకు మిమ్మల్ని గురించి, మీ సంఘాన్ని గురించి మూల్యాంకనం చేసుకోవాలి.

> “నా పూర్ణహృదయముతో నిన్ను వెదకియున్నాను నన్ను నీ ఆజ్ఞలను విడిచి తిరుగనియ్యకుము.”
>
> (కీర్తన 119:10)

నా జీవితాన్ని దేవునికి సమర్పించడం

	ఎదిగే/అభివృద్ధి చెందే అంశం									బలం/సామర్థ్యం కలిగిన అంశం
వ్యక్తిగతం	1	2	3	4	5	6	7	8	9	10
సంఘం	1	2	3	4	5	6	7	8	9	10

లోకపు విలువల నుండి వేరు చేయడం

	ఎదిగే/అభివృద్ధి చెందే అంశం									బలం/సామర్థ్యం కలిగిన అంశం
వ్యక్తిగతం	1	2	3	4	5	6	7	8	9	10
సంఘం	1	2	3	4	5	6	7	8	9	10

స్వీయపరిశీలనలో శ్రద్ధ కలిగి ఉండడం

	ఎదిగే/అభివృద్ధి చెందే అంశం									బలం/సామర్థ్యం కలిగిన అంశం
వ్యక్తిగతం	1	2	3	4	5	6	7	8	9	10
సంఘం	1	2	3	4	5	6	7	8	9	10

ప్రేమ కలిగి ఇతర విశ్వాసులకు సేవ చేయాలి

ఎదిగే/అభివృద్ధి చెందే అంశం — బలం/సామర్థ్యం కలిగిన అంశం

వ్యక్తిగతం	1	2	3	4	5	6	7	8	9	10
సంఘం	1	2	3	4	5	6	7	8	9	10

దైవికమైన రీతిలో కీడుకు ప్రతిగా మేలు చేయాలి

ఎదిగే/అభివృద్ధి చెందే అంశం — బలం/సామర్థ్యం కలిగిన అంశం

వ్యక్తిగతం	1	2	3	4	5	6	7	8	9	10
సంఘం	1	2	3	4	5	6	7	8	9	10

2. చర్చ: 3–5 మంది సభ్యులున్న బృందాలుగా కూర్చుని, పైన మీరు చేసిన మూల్యాంకనం ఆధారంగా, ఒక వ్యక్తిగత బలం గురించి, ఒక వ్యక్తిగత బలహీనత గురించి పంచుకోండి.

____

____

____

3. మీరు దేవుని రాజ్యంలో నాయకుడిగా ఉండటం అంటే ఏమిటో మాకు చూపించమని ప్రార్థించడానికి ఒకరు లేదా ఇద్దరు వ్యక్తులను ఎన్నుకోండి.

గొప్ప ప్రభావశీల
సంఘం

దేవుడు నా నుండి ఏం కోరుతున్నాడు?

సెషన్ 2

దేవుడు నా నుండి ఏం కోరుతున్నాడు?

రోమా 12వ అధ్యాయంలోని శిష్యుని యొక్క మొదటి లక్షణం దేవునితో మన సంబంధానికి సంబంధించినది.

1. దేవుడు కోరే దానిని ఆయనకు ఎలా ఇవ్వాలి.

> కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్త మైనది.
>
> ROMANS 12:1

A. ఆజ్ఞ: “మీ శరీరాలను సజీవయాగంగా సమర్పించండి.

B. ప్రేరణ: “దేవుని వాత్సల్యం.

C. కారణం: “ఆత్మ సంబంధమైన ఆరాధన”

2. సమర్పణ అనేది నిజమైన ఆరాధన

A. దేవుడు మీ సమస్తాన్ని కోరుకుంటున్నాడు.(నిర్గమ 20:3, మత్తయి 6:33).

> పరలోకరాజ్యము, పొలములో దాచబడిన ధనమును పోలియున్నది. ఒక మనుష్యుడు దాని కనుగొని దాచి పెట్టి, అది దొరికిన సంతోషముతో వెళ్లి, తనకు కలిగిన దంతయు అమ్మి ఆ పొలమును కొనును. మరియు పరలోకరాజ్యము, మంచి ముత్యములను కొన వెదకుచున్న వర్తకుని పోలియున్నది. అతడు అమూల్య మైన యొక ముత్యమును కనుగొని, పోయి తనకు కలిగిన దంతయు అమ్మి దాని కొనును. ”
>
> మత్తయి 13:44-46.

B. సమస్య: మనం సమర్పించుకోవడాన్ని ప్రతికూలమైనదిగాను, ఓటమిగా చూస్తాం.

C. సత్యం: సమర్పించుకోవడం అనేది దేవుని గొప్ప మరియు ఉత్తమమైన ఆశీర్వాదాలు ప్రవహించే మార్గం. (కీర్తన 84:11)

D. సమర్పణ అనేది నిర్ణయం మరియు ప్రక్రియ. ఇది జీవిత శైలికి నడిపించే ఎంపిక.

> అప్పుడు యేసుమరణమగు నంతగా నా ప్రాణము బహు దుఃఖములో మునిగియున్నది; మీరు ఇక్కడ నిలిచి, నాతోకూడ మెలకువగా నుండు డని వారితో చెప్పి కొంత దూరము వెళ్లి, సాగిలపడి నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగి పోనిమ్ము, అయినను నా యిష్టప్రకారము కాదు నీ చిత్తప్రకారమే కానిమ్మని ప్రార్థించెను.
>
> మత్తయి 26:38-39.

E. మనం దేవునికి తరువాతి దానిని ఇవ్వడం ద్వారా సమస్తాన్ని ఇవ్వగలం.

> అప్పుడాయన నీకు ఒక్కడైయున్న నీ కుమారుని, అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసికొని మోరీయా దేశమునకు వెళ్లి అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో ఒకదానిమీద దహనబలిగా అతనిని అర్పించుము.
>
> ఆది 22:2

నాయకత్వ సమర్పణ/ తీర్మానం

- నేను నాకున్న అన్నింటినీ, నా వద్ద ఉన్న సమస్తాన్ని దేవునికి సమర్పిస్తాను.

పాల్గొనడం - చర్చ

1. 3–5 మంది సభ్యులున్న బృందాలు అవ్వాలి. ఎందుకు చాలామంది క్రైస్తవులు, సమర్పణ కలిగిన జీవితాన్ని జీవించడం లేదని అనుకుంటున్నారు?

2. మీ "ఇస్సాకు" ఎవరు? తనకు ఇవ్వమని దేవుడు మిమ్మల్ని అడిగే తరువాతి విషయం ఏమిటి?

3. మీ "ఇస్సాకును" దేవునికి సమర్పించడానికి అవసరమైన బలం మీకు ఇవ్వమని ప్రార్థన చేయడానికి 1 లేదా 2 వ్యక్తులను ఎంపిక చేసుకోండి.

గొప్ప ప్రభావశీల
సంఘం

నా జీవితం పట్ల దేవుని ఉన్నతమైన దీవెనను ఎలా పొందుతాను?

సెషన్ - 3

నా జీవితం పట్ల దేవుని ఉన్నతమైన దీవెనను ఎలా పొందుతాను?

రోమా 12వ అధ్యయపు శిష్యుని రెండవ లక్షణం మనం ప్రపంచంతో కలిగి ఉన్న సంబంధానికి సంబంధించినది.

1. మీ జీవితం పట్ల దేవుని ఉన్నతమైన దీవెనను ఎలా పొందుతాం.

> మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.
>
> రోమా. 12:2

A. అనేకమైన రక్షణ తీర్మానాలు, కొద్దిమంది మాత్రమే సమర్పణగల శిష్యులు ఉన్నారు?

B. ప్రతికూల ఆజ్ఞ: "ఈ లోక మర్యాదను అనుసరింపక..."

అనువాదం: ఈ ప్రస్తుత ప్రపంచ వ్యవస్థ యొక్క ప్రభావాలు మరియు ఒత్తిళ్ల ద్వారా మీరు మార్చబడకండి.

అన్వయం: మనం లోకపు విలువలకు వేరుగా/ప్రత్యేకంగా ఉండాలి.

C. సానుకూల ఆజ్ఞ: "...మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి."

అనువాదం: దేవుడు మీ అంతరంగా ఆలోచనలను, బాహ్య ప్రవర్తనను పూర్తిగా మార్చడానికి అనుమతించండి. మనసును నూతన పరిచే ప్రక్రియతో ప్రతి క్షణం హృదయపూర్వకంగా సహకరించండి.

అన్వయం: మనం లోకాన్ని బట్టి కాదు, వాక్యాన్ని బట్టి రూపించబడాలి.

2. లోక విలువల నుండి వేరుగా ఉండాలి.

> ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించినయెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు. లోకములో ఉన్నదంతయు, అనగా శరీ రాశయు నేత్రాశయు జీవపుడంబమును తండ్రివలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవే. లోకమును దాని ఆశయు గతించిపోవుచున్నవి గాని, దేవుని చిత్త మును జరిగించువాడు నిరంతరమును నిలుచును.
>
> 1 యోహాను 2:15-17.

సారాంశం: లోక వ్యవస్థ మనల్ని క్రీస్తు పట్ల ప్రేమ నుండి దూరం చేయడానికి సంతోషాలు, సంపదలు, మరియు పదవుల ద్వారా ఆకర్షిస్తుంది.

3. మీ మనసు రూపాంతరం చెందడానికి సూత్రాలు

A. ఇది నిరంతర ప్రక్రియ. (కొలొస్స. 3:1–4).

B. ఇది పోరాటం (2 కొరింథీ. 10:4–5).

C. ఇది పరిశుద్ధాత్మ దేవుని దైవీక కార్యం. (రోమా. 8:5–6).

4. మీ మనసును రూపాంతర పరచడానికి ఆచరణాత్మక పద్ధతులు.

A. దేవుని వాక్యం **వినడం** (రోమా. 10:17).

B. దేవుని వాక్యం **చదవడం** (ప్రకటన 1:3).

C. దేవుని వాక్యం **అధ్యయనం చేయడం** (2 తిమోతి 2:15).

D. దేవుని వాక్యాన్ని **కంఠస్థం చేయడం** (కీర్తన 119:9, 11).

E. దేవుని వాక్యాన్ని **ధ్యానించడం** (యెహోషువా 1:8).

మనం బైబిల్ ప్రజలుగా మారాలి: దాని విషయాలను తెలిసినవారిగా మాత్రమే కాక, బైబిల్ ప్రకారం జీవించేవారు, దానిలో మునిగినవారు, దానిని శ్వాసించేలా జీవించేవారు కావాలి.” – ఎన్.టి. రైట్

నాయకత్వ సమర్పణ

- నేను ప్రతిరోజూ దేవునితో సమయం గడపడానికి కట్టుబడి ఉంటాను, తద్వారా ఆయన వాక్యం నన్ను మార్చి, లోకంలోని శోధనల నుండి నన్ను కాపాడుతుంది.

పాల్గొనండి - వ్యక్తిగత పరిశీలన & చర్చ

1. దేవుని వాక్యంలో సమయం గడపకుండా మిమ్మల్ని ఆటంకపరిచేవి ఏవి?

___

___

___

2. 3–5 మంది ఒక బృందంగా ఏర్పడి, వారిలో ఒకరిని ఫిలిప్పీ 4:8 వ వచనాన్ని గట్టిగా చదవడానికి ఎన్నుకోవాలి.

> మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్య మైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యాన ముంచుకొనుడి
>
> ఫిలిప్పీ 4:8.

3. ప్రతి వ్యక్తి తమ జీవితం లేదా సేవ నుండి సత్యమైన, గొప్ప, సరైన, స్వచ్ఛమైన, అందమైన, ప్రశంసనీయమైన, ఉత్తమమైన లేదా పొగడదగిన ఒక విషయాన్ని పంచుకోవాలి.

LIVING ON THE EDGE

గొప్ప ప్రభావశీల
సంఘం

నా జీవితం పట్ల దేవుని ఉద్దేశం ఏమిటి?

సెషన్ 4

నా జీవితం పట్ల దేవుని ఉద్దేశం ఏమిటి?

రోమా 12వ అధ్యాయపు శిష్యుని యొక్క మూడవ లక్షణం, మనతో మన సంబంధానికి సంబంధించినది.

1. మూడు సార్వత్రిక ప్రశ్నలు

A. నేను ఎవరు? (నా గుర్తింపు)

B. నేను దేనికి చెందిన వాడిని? (నా భద్రత)

C. నేను ఏం చేయాలి? (నా ప్రాముఖ్యత)

2. నా గుర్తింపు

తన్నుతాను ఎంచుకొనతగినదానికంటె ఎక్కువగా ఎంచుకొనక, దేవుడు ఒక్కొకనికి విభజించి యిచ్చిన విశ్వాస పరిమాణప్రకారము, తాను స్వస్థబుద్ధిగలవాడగుటకై తగినరీతిగా తన్ను ఎంచుకొనవలెనని, నాకు అను గ్రహింపబడిన కృపనుబట్టి మీలోనున్న ప్రతి వానితోను చెప్పుచున్నాను.

రోమా 12:3.

ఆజ్ఞ: మిమ్మల్ని గురించి మీరు సరిగా ఆలోచించండి.

నేను ఎవరు? నేను ఎన్నుకోబడిన వాడిని, పరిశుద్ధుడను, దేవుని బిడ్డను మరియు ఆయన కృపను పొందిన వాడను (ఎఫెసీ. 1:4–8).

3. నా భద్రత.

ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవములన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, అలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములమై యున్నాము. రోమా. 12:4–5

ఆజ్ఞ: దేవుడు నాకిచ్చిన బాధ్యతను నెరవేర్చాలి.

నేను దేనికి చెందిన వాడను? దేవుని కుటుంబంలో.

4. నా ప్రాముఖ్యత

మన కనుగ్రహింపబడిన కృపచొప్పున వెవ్వేరు కృపావరములు కలిగినవారమై యున్నాము గనుక, ప్రవచనవరమైతే విశ్వాస పరిమాణముచొప్పున ప్రవచింతము;పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పనికలిగియుందము. పంచిపెట్టువాడు శుద్ధమనస్సుతోను, పైవిచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించు వాడు సంతోషముతోను పని జరిగింపవలెను.

రోమా. 12:6-8

ఆజ్ఞ: నా ఆత్మీయ వరాలను గుర్తించి, వాటిని ఉపయోగించాలి.
నేనేం చేయాలి? ప్రేమ కలిగి ఒకరినొకరు పరిచారం చేసుకోవాలి (ఈ అంశాన్ని గురించి తరువాత సెషన్ లో నేర్చుకుందాం).

5. నాయకునిగా

A. **నా గుర్తింపు:** మీరు దేవుని కృపను బట్టి షరతులు లేకుండా అంగీకరించబడ్డారు. కాబట్టి, ఆయన ఆమోదం కొరకు కాదు గాని, ఆయన ఆమోదాన్ని ఆధారం చేసుకొని జీవించాలి, సేవించాలి.

> మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు.
>
> ఎఫెసీ 2:8-9

B. నా భద్రత: మీరు ఎక్కడ ఉండాలో అక్కడే దేవుడు మిమ్మల్ని ఉంచాడు. మీరు ఇతర నాయకులతో పోల్చుకున్న ప్రతిసారి, మీరు ఓడిపోతారు.

> మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము.
>
> ఎఫెసీ. 2:10

C. నా ప్రాముఖ్యత: సంఘంలో నాయకునిగా, ఇతరులు కూడా పరిచర్య చేసేలా వారిని బలపరచాలి.

> మనమందరము విశ్వాసవిషయములోను దేవుని కుమారునిగూర్చిన జ్ఞానవిషయములోను ఏకత్వముపొంది సంపూర్ణపురుషులమగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, ఆయన ఈలాగు నియమించెను.
>
> ఎఫెసీ 4:11-12

నాయకత్వ తీర్మానం / సమర్పణ

- పరిచర్యను నెరవేర్చడానికి దేవుని కృప మరియు దేవుని ప్రజలపై ఆధారపడతానని తీర్మానించుకున్నాను, ఎందుకంటే నేను ఒక్కడినే అన్ని చేయలేను.

పాల్గొనడం - వ్యక్తిగత పరిశీలన మరియు చర్చ

1. స్వీయ పరిశీలన అంచనా

ఇతరులను బలపరిచే విధానాన్ని ఎలా మెరుగుపరచుకోగలను?

____

____

____

A. రోమా 12ను ఆధారం చేసుకొని, దేవుడు మీకు ఇచ్చిన ప్రాథమిక ఆత్మీయ వరాలను గుర్తించండి:

- ○ ప్రవచనం
- ○ సేవ చేయడం
- ○ బోధన
- ○ ప్రోత్సహించడం
- ○ దాతృత్వం/ఇవ్వడం
- ○ నడిపించడం
- ○ కృప చూపడం

B. వ్యక్తిగత పరిశీలన: మీ ప్రాథమిక ఆత్మీయ వరంపై దృష్టి కేంద్రీకరించకుండా ఆటంకపరిచేది ఏమిటి

____

____

____

C. మీ పనిని విస్తృతమైన మూడు విభాగాలుగా చూడండి:

నేను ఖచ్చితంగా చేయాల్సినవి (దృష్టి కేంద్రీకరించే అవకాశం)	**నేను చేయాల్సినవి** (మూల్యాంకనానికి అవకాశం)	**నేను చేయగలిగినవి** (ఇతరులకు పని చెప్పే అవకాశం)
అధిక ప్రాధాన్యత గలవి ←		→ తక్కువ ప్రాధాన్యత గలవి

2. చర్చ: 3–5 మంది ఉండే బృందాలుగా ఏర్పడండి. ఈ సెషన్ ను ఆధారం చేసుకొని, మిమ్మల్ని గురించి మీరు కనుగొన్న ఒక ముఖ్యమైన విషయం లేదా న గుర్తుచేసుకోవలసిన ముఖ్యమైన విషయం ఏమిటి?

గొప్ప ప్రభావశీల
సంఘం

నేను సమాజాన్ని ఎలా అనుభవిస్తాను?

సెషన్ 5

నేను సమాజాన్ని ఎలా అనుభవిస్తాను?

రోమా 12వ అధ్యాయపు శిష్యుని యొక్క నాల్గవ లక్షణం, విశ్వాసులతో మన సంబంధానికి సంబంధించినది.

1. ఆధ్యాత్మికంగా ఎదగడానికి ఏమి అవసరం?

A. ప్రశ్న: ఎందుకని చాలామంది మంచి, యదార్థమైన క్రైస్తవులు, ఆత్మీయంగా ఆటంకపరచబడుతున్నారు?

B. చాలా మంది క్రైస్తవులు సరైన వాతావరణంలో ఉండరు.

C. ప్రామాణిక సమాజం, సరైన వాతావరణం.

> మీ ప్రేమ నిష్కపటమైనదై యుండవలెను. చెడ్డదాని నసహ్యించుకొని మంచిదానిని హత్తుకొని యుండుడి. సహోదర ప్రేమ విషయములో ఒకనియందొకడు అనురాగముగల వారై, ఘనతవిషయములో ఒకని నొకడు గొప్పగా ఎంచుకొనుడి. ఆసక్తి విషయములో మాంద్యులు కాక, ఆత్మయందు తీవ్రతగలవారై ప్రభువును సేవించుడి. నిరీక్షణగలవారై సంతోషించుచు, శ్రమయందు ఓర్పు గలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి. పరిశుద్ధుల అవసరములలో పాలుపొందుచు, శ్రద్ధగా ఆతిథ్యము ఇచ్చుచుండుడి.
>
> రోమా. 12:9-13

D. ప్రామాణిక సమాజం, చిన్న బృందాలలోనే కనుగొనవచ్చు.

E. మనసులో ఉంచుకోండి: అన్ని చిన్న బృందాలు, ప్రామాణిక సమాజం సృష్టించలేవు.

F. మనం ప్రేమలో పరిచర్య చేసినప్పుడు, ప్రామాణికమైన సమాజం ఏర్పడుతుంది.

G. ప్రామాణిక సమాజంలోనికి యాదృచ్ఛికంగా వెళ్లిపోలేము; దాని కోసం మనం ప్రత్యేకంగా ప్రయత్నించాలి, క్రమశిక్షణతో ఉండాలి.

2. ప్రేమతో పరిచారం చేయడం అంటే అర్థం ఏమిటి?

A. ప్రేమ కలిగి పరిచారం చేయడం అనేది ఈ క్రింది సమయాల్లో జరుగుతుంది:

వాస్తవమైన మీరు (రోమా. 12:9)

వాస్తవమైన అవసరాలను తీర్చినప్పుడు (రోమా. 12:10).

సరైన కారణాల కోసం చేసినప్పుడు (రోమా. 12:1).

సరైన విధానంలో చేసినప్పుడు (రోమా 12:12–13).

B. వాస్తవంగా మీరు, మిమ్మల్ని మీరు ప్రదర్శించుకున్నది కాదు.

ప్రామాణికత – “ప్రేమ యదార్థంగా ఉండాలి”

శుద్ధత – “కీడును ద్వేషించాలి. మేలైన దానిని హత్తుకోవాలి.”

C. పై పై అవసరాలను కాదు, నిజమైన వాటిని తీర్చాలి.

భక్తి – “ప్రేమయందు ఒకరి పట్ల ఒకరు సమర్పణ కలిగి ఉండాలి.”

తగ్గింపు/వినయం – “ఒకరి నొకరు గొప్పగా ఎంచుకొనండి.”

D. సరైన కారణాల కోసం, ప్రజలను సంతోష పెట్టడానికి కాదు.

ప్రేరణ – “మీలో ఉత్సాహం ఎప్పుడూ తగ్గకూడదు. దేవుని సేవలో మీ ఆసక్తిని నిలుపుకోండి

E. సరైన విధానంలో, మనం స్వంత శక్తిలో కాదు.

పై దృష్టి కలిగి ఉండడం – "నిరీక్షణలో సంతోషంతో ఉండాలి, శ్రమల్లో ఓపిగ్గా ఉండాలి, ప్రార్థనలో నమ్మకంగా ఉండాలి."

బాహ్య దృష్టి కలిగి ఉండడం – "అవసరతలో ఉన్న ప్రభువు ప్రజలతో పంచుకోవాలి. ఆతిథ్యం ఇవ్వండి."

3. మీరు ప్రామాణిక సమాజంలో జీవిస్తున్నారా?

మీ జీవిత భాగస్వామి కాకుండా, మీ జీవితంలో ఈ విషయాలు తెలిసిన వాళ్ళు ఉన్నారా?

A. మీ గురించి తెలిసిన వాళ్ళు?

B. మిమ్మల్ని ప్రేమించే వాళ్ళు?

C. మీకు సత్యం చెప్తారా?

D. మిమ్మల్ని ప్రోత్సాహిస్తారా?

E. అర్ధరాత్రి మీకు కాల్ చేయగలరా?

F. మీరు పరిచర్య చేస్తున్నారా?

G. మీకు పరిచర్య చేస్తారా?

నాయకులు ఇతరులకు అందించినట్లే, వారు కూడా ప్రామాణిక సమాజాన్ని స్వీకరించడం నేర్చుకోవాలి.

నాయకత్వ సమర్పణ/తీర్మానం

- పై పై సంబంధాలకు మించి ముందుకు వెళ్తానని నేను తీర్మానించుకున్నాను మరియు ప్రేమ కలిగి ఇతరులకు పరిచారం చేయడం ద్వారా ప్రామాణిక సమాజంలో జీవిస్తాను

పాల్గొనడం - వ్యక్తిగత పరిశీలన మరియు చర్చ

1. పరిశీలన: "మీరు ప్రామాణిక సమాజంలో జీవిస్తున్నారా" అనే అంశం క్రింద ఉన్న ప్రశ్నల ఆధారంగా, మీ సన్నిహిత సంబంధాలను మూల్యాంకనం చేయండి – మీరు ఎంత బాగా చేస్తున్నారా?

అభివృద్ధి చెందే అంశం — బలం/సామర్థ్యాన్ని గురించిన అంశం

1	2	3	4	5	6	7	8	9	10

2. పరిశీలన: మీరు సన్నిహితంగా ఉండే 2–3 వ్యక్తులు ఎవరు? వారితో మీ సంబంధాన్ని మరింత సన్నిహితమైనదిగా చేసే కొన్ని నిర్దిష్టమైన చర్యలు ఏమిటి?

3. జీవితాన్ని ఇచ్చే సంబంధాలలో ఇతరులతో మెరుగ్గా కనెక్ట్ అవ్వడానికి ఒకరి కోసం ఒకరు ప్రార్థించడానికి 1 లేదా 2 మందిని ఎంచుకోండి.

గొప్ప ప్రభావశీల
సంఘం

నాపై ఉద్దేశించిన చెడును నేను ఎలా జయించాలి?

సెషన్ 6

నాపై ఉద్దేశించిన చెడును నేను ఎలా జయించాలి?

రోమా 12వ అధ్యయపు శిష్యుని యొక్క అయిదవ లక్షణం, అవిశ్వాసితో మన సంబంధానికి సంబంధించినది.

1. అసాధ్యమైనదానిని చేయడమెలా

> మిమ్మును హింసించువారిని దీవించుడి; దీవించుడి గాని శపింపవద్దు.సంతోషించు వారితో సంతోషించుడి; ఏడ్చువారితో ఏడువుడి; ఒకనితో నొకడు మనస్సుకలిసి యుండుడి. హెచ్చు వాటియందు మనస్సుంచక తగ్గువాటియందు ఆసక్తులై యుండుడి. మీకు మీరే బుద్ధిమంతులమని అనుకొనవద్దు. కీడుకు ప్రతి కీడెవనికిని చేయవద్దు; మనుష్యులందరి దృష్టికి యోగ్యమైనవాటినిగూర్చి ఆలోచన కలిగి యుండుడి. శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి. ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడిపగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలము నిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడి యున్నది. కాబట్టి, నీ శత్రువు ఆకలిగొనియుంటే అతనికి భోజనము పెట్టుము, దప్పిగొనియుంటే దాహమిమ్ము; ఆలాగు చేయుటవలన అతని తలమీద నిప్పులు కుప్పగా పోయుదువు. కీడువలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము..
>
> రోమా. 12:14-21

A. రోమా 12వ అధ్యాయపు క్రైస్తవునిగా మారడం కష్టం కాదు, అసాధ్యం.

B. సానుకూల ఆజ్ఞ: "మిమ్మల్ని హింసించువారిని దీవించండి."

క్షమాపణ – "మిమ్మల్ని హింసించువారిని దీవించండి."

గుర్తింపు కలిగి ఉండడం – "సంతోషించు వారితో సంతోషించుడి; ఏడ్చువారితో ఏడువుడి."

సహకారం – "ఒకనితో నొకడు మనస్సుకలిసి యుండుడి. హెచ్చు వాటియందు మనస్సుంచక తగ్గువాటియందు ఆసక్తులై యుండుడి. మీకు మీరే బుద్ధిమంతులమని అనుకొనవద్దు. కీడుకు ప్రతి కీడెవనికిని చేయవద్దు;

C. ప్రతికూల ఆజ్ఞ: "కీడుకు ప్రతి కీడెవనికిని చేయవద్దు... ప్రతీకారం తీర్చుకోవద్దు."

వ్యక్తిగత ప్రతీకారం నిషేధించబడటానికి రెండు బలమైన కారణాలు.

i. ఇది న్యాయాధిపతిగా దేవుని పాత్రను ఆక్రమించుకుంటుంది. "దేవుని ఉగ్రతకు చోటు ఇవ్వండి."

ii. శాంతిని తీసుకురావడానికి ఇది అసమర్థమైన మార్గం. "నీ శత్రువు ఆకలితో ఉంటే, అతనికి ఆహారం పెట్టు."

D. దైవీకమైన ఫలితం: మంచి కీడును జయిస్తుంది.

"మేలు చేత కీడును జయించుము."

2. కీడుకు దైవీకమైన స్పందన

A. ప్రతీకారం తీర్చుకోవడం అనేది విషాన్ని తాగి, ఎదుటి వ్యక్తి అనారోగ్యం పాలవ్వడం అని ఆశించడమని అర్థం చేసుకోవాలి.

B. క్షమాపణ అనేది ప్రతీకార విషయానికి విరుగుడు.

C. క్షమాపణ ప్రయాణాన్ని ప్రారంభించండి.



D. ప్రశ్న: మీ ప్రతీకారం కోసం మీరు ఎంత ఆత్మీయ శక్తిని వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నారు?

నాయకత్వ సమర్పణ/తీర్మానం

నాకు చేసే కీడును క్షమించే ప్రయాణాన్ని ప్రారంభించడానికి నేను దేవుని ఆధ్యాత్మిక శక్తిపై ఆధారపడటానికి సమర్పణ కలిగి ఉన్నాను.

పాల్గొనడం - చర్చ

1. 3–5 మంది సభ్యులు బృందంగా ఏర్పడాలి. యూదా, యేసును అమ్మినట్లుగా/మోసం చేసినట్లుగా, మిమ్మల్ని ఎక్కువగా మోసం చేసింది ఎవరు? ఏం జరిగింది మరియు ఈ సంబంధంతో ఏం చేయమని దేవుడు మిమ్మల్ని అడుగుతున్నాడు?

2. ఈ వ్యక్తిని క్షమించడానికి మీరు చేసే మొదటి పని ఏమిటి? ఈ పని చేయడానికి, మొదటి అడుగు వేయడానికి మీకు సహాయం చేసే వ్యక్తి ఎవరైనా ఉన్నారా?

గొప్ప ప్రభావశీల
సంఘం

తరువాత ఏంటి?

సెషన్ 7

అభినందనలు!

తరువాత ఏం చేయాలో ఇక్కడ ఉంది:

మీ ప్రయాణం ఇక్కడితో ఆగిపోలేదు.

గొప్ప ప్రభావశీల సంఘాన్ని నిర్మించడంలో మీకు సహాయపడదానినికి రూపొందించబడిన వివిధ రకాల ఉచిత వనరులతో మీకు సహాయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. అంతేకాకుండా, మీ నుండి వినడానికి మేము ఇష్టపడతాము! ఈ వనరులను యాక్సెస్ చేయడానికి క్రింది కోడ్‌ను స్కాన్ చేయండి మరియు మీ అభిప్రాయాన్ని పంచుకోవడానికి సర్వేలో పాల్గొనండి. కలిసి నేర్చుకుంటూ, పెరుగుతూనే ఉందాం!

LOTE.me/HIC

1. గొప్ప ప్రభావశీల సంఘానికి మూడు విషయాలు

గొప్ప ప్రభావశీల సంఘానికి
మూడు విషయాలు

01

1) ఆరోగ్యవంతమైన సంఘం (3 లక్షణాలు)

*పతనమైన వారు క్రీస్తు యొద్దకు వస్తారు.
*కనుగొనబడిన వారు, పరిపక్వతలో ఎదుగుతారు.
*బలపరచబడిన వాళ్ళు సమాజంలో అవసరాలను తీరుస్తారు.

02

2) ఆరోగ్యవంతమైన శిష్యులు (రోమా 12).

*నా జీవితాన్ని సమర్పించడం
*లోకపు విలువల నుండి వేరవ్వడం
*స్వీయపరిశీలనలో శ్రద్ధకలిగి ఉండడం
*ప్రేమ కలిగి పరిచారం చేయడం
*దైవీకంగా, కీడుకు ప్రతిగా మేలు చేయడం.

03

3) ఆరోగ్యవంతమైన శిష్యత్వ ప్రక్రియ (B.I.O)

*దేవుని ఎదుట
*సమాజంలో
*పరిచర్యలో

2. రోమా 12 అధ్యాయపు నాయకునిగా పని చేయడం

A. నూతన దర్శనం కొరకు దేవునిని అడగండి.

దేవుని రాజ్యంలో ప్రతి గొప్ప పని ప్రార్థనతో ప్రారంభమవుతుంది! ఆయన చిత్తాన్ని చేయడానికి కొత్త నమ్మకాలు, జ్ఞానం మరియు ధైర్యం కోసం దేవుడిని అడగండి.

B. మార్పును సృష్టించి, రోమా 12 మంది శిష్యులను అంతరంగంలో నుండి నిర్మించండి. మీతో ప్రారంభించండి, ఆపై మీ నాయకులకు బోధించండి మరియు శిక్షణ ఇవ్వండి, తరువాత దానిని మీ సంఘానికి పరిచయం చేయండి.

మీరు: దేవుడు, మీ ద్వారా పని చేయడానికి ముందు మీలో లోతుగా పని చేయాలనుకుంటున్నాడు. మీ ప్రజలు మీ మాదిరిని అనుసరిస్తారు – మీరు రోమా 12 శిష్యులుగా ఉండాలి, తద్వారా వారు కూడా మీలో ఒకరిగా మారవచ్చు.

మీ నాయకులు: పాస్టర్, మీరే అన్నీ చేయలేరు! యేసు చేసినట్లుగా కొద్దిమందిపై దృష్టి పెట్టండి. మీ "పేతురు, యాకోబు మరియు యోహాను" ఎవరు? మీ "12 మంది శిష్యులు" ఎవరు? కొద్దిమందిలో పెట్టుబడి పెట్టడం ద్వారా, మీరు మొదటగా రోమా 12వ అధ్యాయపు నాయకుల బృందాన్ని నిర్మిస్తారు. వారు మీ సంఘాన్ని గొప్ప ప్రభావశీల సంఘంగా మార్చడానికి సహాయం చేస్తారు.

మీ సమాజం/సంఘం: మీ నాయకులు రోమా 12వ అధ్యాయపు క్రైస్తవులుగా మారడానికి సమర్పించుకున్నప్పుడు, ఇది మీ సంఘానికి బోధించే సమయం!

రోమా 12వ అధ్యాయపు నాయకుని సమర్పణ/తీర్మానం.

దేవుని కృపను బట్టి, నా ప్రజలు మారాలనుకున్న వ్యక్తిగా నేను మారాలని అనుకుంటున్నాను. నా మంచి ఆలోచనలను, క్రియలుగా మారుస్తాను, కాబట్టి,

- యేసు కొరకు నాయకునిగా ఉండడానికి ముందు, యేసుకు శిష్యునిగా ఉండాలని తీర్మానించుకున్నాను.
- నా సర్వస్వాన్ని, నేను కలిగి ఉన్న సమస్తాన్ని దేవుని సమర్పించడానికి తీర్మానించుకున్నాను.
- లోకపు శోధనలో పడిపోకుండా, ఆయన వాక్యం ద్వారా రూపాంతరం చెందునట్లు, దేవుని క్రమం తప్పకుండా సమయం గడపడానికి నేను తీర్మానించుకున్నాను.
- నేను ఒక్కడినే అంతా చేయలేను కాబట్టి, పరిచర్యను జరిగించడానికి దేవుని కృపపై, ఆయన ప్రజలపై ఆధారపడతానని తీర్మానం చేసుకున్నాను.
- పై పై సంబంధాల మించి లోతైన సంబంధాలు ఏర్పాటు చేసుకుంటానని మరియు ప్రేమ కలిగి ఇతరులకు పరిచారం చేయడం ద్వారా ప్రామాణికమైన సమాజంలో జీవిస్తానని తీర్మానం చేసుకున్నాను.
- నాకు కీడు చేసిన వారిని క్షమించే ప్రయాణాన్ని ప్రారంభించడానికి దేవుని ఆత్మీయ శక్తిపై ఆధారపడడానికి తీర్మానించుకున్నాను .

పేరు: ______________________________ **తేదీ:** ____________________

దేవుని మాట్లాడుతుండగా మీరు ఎలా విన్నారు?

> "యెహోవా, నీ దాసుడు ఆలకించుచున్నాడు"
>
> 1 సమూయేలు 3:9

ఈ రోజు దేవుడు మీకు చెప్పిన దానికి ప్రతిస్పందనగా ఒక ప్రార్థన రాయడానికి కొంత సమయాన్ని కేటాయించండి.